క్లుప్తంగా

పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

తిరుమలగిరి : తిరుమలగిరిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ సివిల్, డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచిలలో స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ద్వారా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఝెంజాల సత్తయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సంబంధిత ధ్రువ పత్రాలతో దరఖాస్తులను ఈ నెల 5వ తేదీ వరకు కళాశాలలో అందజేయాలని సూచించారు. బాలురకు హాస్టల్ వసతి కలదని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్లు 90102 22177, 97040 41754లలో సంప్రదించాలని కోరారు.

కేసు నమోదు

నూతనకల్ : ఎమ్మెల్యే మందుల సామేల్‌తోపాటు కాంగ్రెస్ పార్టీపై ఫేస్‌బుక్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఎస్‌హెచ్‌ఓ వల్లపు నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. తాళ్లసింగారం గ్రామానికి చెందిన జటంగి శ్రీశైలం యాదవ్ తన ఫేస్‌బుక్ ఎకౌంట్‌లో ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీకి సంబంధించి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు అనుచిత పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేశారు.

ముందస్తుగా ఫ్రెండ్‌షిప్ డే



జాజిరెడ్డిగూడెం పాఠశాలలో ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టుకుంటున్న విద్యార్థులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తుగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లను కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఇందిర, ఉపాధ్యాయులు నాగరాజు, సీహెచ్. వెంకటేశ్వర్లు, మంజుల, యాదగిరి, ఆర్.నాగరాజు, బుడిగె రమేష్ పాల్గొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో ఈ నెల 4న వరంగల్‌కు చెందిన శరత్ మాక్సీ క్యూర్ లేజర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే వైద్యపరీక్షలను పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలవారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రావణమాసం పూజలు



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

అర్వపల్లి : శ్రావణమాసం సందర్భంగా అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి. శనివారం స్వామికి తిరుమంజన స్నపనం నిర్వహించారు. అలాగే సహస్రనామాలతో కుంకుమార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

బదిలీ నిలిపివేయాలని వినతి

తిరుమలగిరి : తొండ గ్రామ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న జానీ బేగం బదిలీని నిలిపివేయాలని కోరుతూ పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు శనివారం ఎంఈఓ శాంతయ్యకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు గ్రామస్తులమంతా ఎంతో కృషిచేశామని తెలిపారు. దీంతో కొత్తగా 40మంది విద్యార్థులు చేరారని, ఇటువంటి సమయంలో ఉపాధ్యాయురాలిని పాఠశాల నుంచి బదిలీ చేస్తే విద్యార్థుల సంఖ్య మళ్లీ తగ్గుతుందని పేర్కొన్నారు. అధికారులు స్పందించి ఉపాధ్యాయురాలి బదిలీని నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, నవీన్, మల్లికార్జున్, రవీందర్, వెంకటేష్, సోమలింగం, లింగయ్య పాల్గొన్నారు.

వన మహోత్సవం

అర్వపల్లి : అర్వపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వన మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ భూక్యా నగేష్‌నాయక్, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, నర్సింగ్ అధికారి మాధవి, ఎల్‌టీ చొక్కయ్య, ఫార్మసిస్ట్ అనూష పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న వైద్యసిబ్బంది

అపూర్వ స్నేహం.. చెదరని బంధం



ఆత్మకూరులో చనిపోయిన మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న స్నేహితులు (ఫైల్)



చివ్వెంల : ఉపాధ్యాయుడితో వ్యవసాయ అధికారి డి.వెంకటేశ్వర్లు, స్నేహితుడు ప్రదీప్

సూర్యాపేట అర్బన్ : ఆత్మకూరు(ఎస్) మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు చాలామంది ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారు. ఉద్యోగాల వేటలో, బతుకు తెరువులో వివిధ ప్రాంతాలకు వెళ్లినప్పటికీ, వారు తమ స్నేహ బంధాన్ని వీడిపోలేదు. సాంకేతికతను వాడుకుంటూ వాట్సాప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసుకుని, తమ కష్టసుఖాలను పంచుకుంటున్నారు. వాట్సాప్ గ్రూప్‌లు కేవలం సమాచార మార్పిడికి మాత్రమే కాకుండా, వారి స్నేహానికి ఒక వారధిగా మారాయి. ఈ స్నేహితుల బృందాలు తమలో ఎవరికైనా కష్టం వస్తే మేమున్నామంటూ ముందుకు వస్తారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తారు. ఇటీవల ఆత్మకూరు గ్రామంలో అనాథలైన నలుగురు ఆడపిల్లలకు ఆర్థిక సాయం అందించడానికి పూర్వ విద్యార్థుల మిత్ర బృందం ఏకమయ్యారు. వారి భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి ఏకంగా రూ.50 వేలు విరాళం ఇచ్చారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఆత్మకూరు పాఠశాలలో చదివిన ఎందరో పూర్వవిద్యార్థులు ఇలా తోటి స్నేహితులు ఆపదలో ఉంటే సహాయం చేస్తూనే ఉన్నారు. ఒకరికొకరు కష్టసుఖాల్లో తోడుగా నిలబడుతున్నారు. స్నేహానికి సరికొత్త అర్థం చెబుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

బాల్యం నుంచి చెదరని స్నేహం

చివ్వెంల: ధరావత్ వెంకటేశ్వర్లు, సోమగాని ప్రదీప్.. వీరిద్దరూ చివ్వెంల మండల వ్యవసాయ అధికారిగా, ప్రముఖ వ్యాపారవేత్తగా ఎదిగిన వ్యక్తులు. గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన ఈ ఇద్దరు చిన్ననాటి నుంచి మంచి స్నేహితులు. 1995 నుంచి 1999 వరకు గరిడేపల్లి ప్రాథమిక పాఠశాలలో, ఆ తరువాత హుజూర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. పాఠశాల విద్య పూర్తయ్యాక వారిరువురు వేర్వేరు కళాశాలల్లో చేరారు. చదువు పూర్తయ్యాక వెంకటేశ్వర్లు వ్యవసాయ అధికారిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించగా, ప్రదీప్ ఒక వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు. అయితే జీవితంలో ఎవరి దారులు వారికి ఉన్నప్పటికీ, వారి స్నేహానికి మాత్రం ఎలాంటి అడ్డు రాలేదు. ప్రతి పండుగకు, పండగ కాని రోజుల్లోనూ ఇద్దరూ తమ కుటుంబాలతోపాటుగా వారి స్వగ్రామంలో కలుసుకుంటారు. వారి ఆప్యాయతలు, అనుబంధాలు ఏ మాత్రం తగ్గలేదు. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలుస్తున్నారు. వీరి స్నేహం ఎందరికో ఆదర్శనీయం.

కలకాలం నిలిచే స్నేహం..

ఆత్మకూర్(ఎస్) : ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గుణగంటి మల్లయ్య, తంగెళ్ల వెంకటరెడ్డి, పోరండ్ల సత్తయ్యల స్నేహబంధం 45 సంవత్సరాలుగా చెక్కుచెదరకుండా కొనసాగుతోంది. 1980లో ఐదవ తరగతి చదువుతున్న రోజుల్లో ప్రాథమిక పాఠశాలలో మొదలైన వీరి బంధం, నేటికీ ప్రతి సందర్భంలోనూ ఒకరికొకరు తోడుగా ఉంటూ ముందుకు సాగుతోంది. మిత్రులంటే కేవలం సంతోషాలను పంచుకోవడం కాదు, కష్టాల్లోనూ అండగా నిలబడటం అని వీరు నిరూపిస్తున్నారు. ఒకరికి ఆపద వచ్చినా, కష్టం వచ్చినా, మరొకరు తోడుగా నిలబడి ధైర్యాన్ని ఇస్తారు. వేర్వేరు వృత్తుల్లో స్థిరపడినప్పటికీ, వారి ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ, ఏదీ కూడా వారి స్నేహాన్ని విడదీయలేకపోయింది. దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా ఏ మనస్పర్థలు లేకుండా కొనసాగుతున్న వీరి స్నేహబంధం నేటి యువతకు ఒక గొప్ప ప్రేరణ. స్వార్థపూరిత బంధాలు, త్వరగా విడిపోయే స్నేహాలు ఎక్కువైన ఈ రోజుల్లో ఈ ముగ్గురు మిత్రుల కథ ఒక ఆదర్శం.



ఆత్మకూర్(ఎస్)కు చెందిన స్నేహితులు

7 నుంచి సంతోషిమాత జన్మదిన వేడుకలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత ఆలయంలో ఈనెల 7 నుంచి 9 వరకు మూడు రోజులపాటు శ్రీసంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను నిర్వహించనున్నట్లు దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేష్ గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత ఆలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో అమ్మవారి జన్మదిన వేడుకల కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ నెల 7న ఉదయం కలశ స్థాపన, గణపతి పూజ, పుణ్యాహవాచనంతో పూజలు ప్రారంభమై రుద్ర హోమం, లలిత హోమం కార్యక్రమలు, 8న శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతంతోపాటు రుద్ర హోమం, ఉద్యాపన వ్రతం, సాయంత్రం లలితా హోమం కార్యక్రమాలు, 9న అమ్మవారి జన్మదినం సందర్భంగా తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు, రాఖీ ఉత్సవం, ఉద్యాపన వ్రతం, ఒడి బియ్యం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సాయంత్రం అమ్మవారికి నామకరణ మహోత్సవం, పవళింపు సేవ, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడంతో వేడుకలు పరిసమాప్తి అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షుడు నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాష్ రావు, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, తాళ్లపల్లి రామయ్య, దేవరశెట్టి సోమయ్య, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర ఆలయంలో ప్రబంధ సేవాకాలం



స్వామివారి పూజలో పాల్గొన్న మహిళలు

సూర్యాపేట : పట్టణంలోని ప్రసిద్ధ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ శనివారం పురస్కరించుకొని ఆండాళ్ గోష్ఠి భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం దివ్య ప్రబంధ సేవాకాలం నిర్వహించారు. ఆల్వార్లు రచించిన నాలుగువేల ప్రబంధ పాశురాలు పఠించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారిని పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక మండపంలో విశేష అర్చనలు నిర్వహించారు. శ్రావణ శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేణుగోపాలాచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, ఆండాళ్ గోష్ఠి భక్త బృందం, భక్తులు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యతో మెండుగా ఉపాధి అవకాశాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

సూర్యాపేట : విద్యార్థినులు నర్సింగ్ విద్యను పూర్తి చేసిన పిదప ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని చందన విద్యాసంస్థల డైరెక్టర్ కె.మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం చందన నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్యామలాదేవి అధ్యక్షతన ల్యాంప్ లైటింగ్ సెర్మనీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల విద్యాసలహాదారుడు గుండా రమేష్ హాజరై మాట్లాడారు. నర్సింగ్ విద్య ఎంతో పవిత్రమైందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో నర్సులు అంకితభావంతో వైద్యసేవలు అందిస్తున్నారని అన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ పావని నర్సింగ్ కళాశాల వార్షిక నివేదికను అందజేశారు. కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రవణ్ కుమార్, ఎంఎల్‌టీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ రెడ్డి, ఉపాధ్యాయులు కవిత, నరేష్, మంజులత, దీపిక, భవాని, వసీమ పాల్గొన్నారు.

ఔషధ మొక్కలు.. ఆరోగ్యానికి మేలు



కళాశాలలో విద్యార్థులతో కలిసి వన మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్



సేవ్ ట్రీస్ ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

సూర్యాపేట అర్బన్ : మానవ మనుగడకు, ఆరోగ్యానికి ఔషధ మొక్కలు ఎంతగానో మేలు చేస్తాయని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు. మున్సిపాలిటీలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం ప్రతిష్ఠ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ కళాశాల బొటానికల్ గార్డెన్, పరిసరాలలో నిర్వహించిన 'ఔషధ మొక్కల పునఃస్థాపన – వనమహోత్సవం 2025' వేడుకలో ఆయన పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో వివిధ రకాల ఔషధ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, స్థిరమైన ఆరోగ్య పద్ధతులను ప్రోత్సహించడంలో ఔషధ మొక్కల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ కాలేజ్ చైర్ పర్సన్ డాక్టర్ ఎం.శివరామకృష్ణ, కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, వసుంధర కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అధికారి

తుంగతుర్తి : జీవాలకు వర్షాకాలంలో నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలని జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాంతీయ పశువైద్యశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూగజీవాలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. గొర్రెలకు వ్యాధి రాకుండా ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే టీకాలను గొర్రెల పెంపకందారులు తమ గొర్రెలకు వేయించుకోవాలని అన్నారు. జిల్లాలో ఈనెల 8వ తేదీ వరకు ఈ టీకాల కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయక సంచాలకుడు డాక్టర్ రవిప్రసాద్, సిబ్బంది బుచ్చిబాబు, గణేష్, గొర్రెల పెంపకందారులు లింగయ్య, అవిలయ్య, నాగయ్య, యాదయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ శ్రీజ



తిరుమలగిరి : తాటిపాములలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంగమ్మ

అర్వపల్లి : తల్లిపాలతో పిల్లల్లో రోగ నిరోధకశక్తి పెరుగుతుందని తుంగతుర్తి ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీజ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని రెండో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు సైదమ్మ, శకుంతల, అంగన్‌వాడీ టీచర్లు కడియం అంజమ్మ, భాగ్యమ్మ, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పుట్టిన ప్రతి బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ మంగమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం తాటిపాముల అంగన్వాడీ కేంద్రంలో ఆమె మాట్లాడారు. తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది శోభ, భూషణమ్మ, సునీత, పుష్పలత, తల్లులు పాల్గొన్నారు.

నాగారం : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల వెంకన్న అన్నారు. శనివారం లక్ష్మాపురంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. తల్లి పాలల్లో అన్ని రకాల పోషకాలు ఉంటాయని, ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు పి.స్వప్న, ఆఫ్రిన్, పంచాయతీ కార్యదర్శి బోడ గోపి, అంగన్‌వాడీ టీచర్ మల్లేపాక కవిత, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లేపాక ఇందిరమ్మ, ఆశా కార్యకర్త మల్లేపాక శోభారాణి, ఆయా కుంటపల్లి లింగమ్మ, జాటోతు సోమన్న, గిరి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టాలని, తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని ఏఎన్‌ఎం నిర్మల అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో అంగన్వాడీ సిబ్బంది, బాలింతలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగతాయమ్మ, సరస్వతి, ఆశా కార్యకర్త అనిత, రాజశేఖర్, శ్రీలత, తల్లులు రేణుక, మానస, సైదమ్మ, సరిత, యశోద, లావణ్య, మమత, గణిత, ప్రసన్న, నాగమణి, శ్రీలత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

రిజర్వేషన్‌లు కల్పించాలి

సూర్యాపేట : జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్, అసెంబ్లీ, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలు, నామినేటెడ్ పోస్టుల్లో వైశ్యులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనాభా దామాషా ప్రకారం 15 శాతం ఉన్న ఓబీసీల్లో అత్యధికంగా ఐదు శాతం ఆర్యవైశ్యులే ఉన్నారని తెలిపారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి ఆదివారం హైదరాబాద్‌లోని నాంపల్లి గ్రౌండ్‌లో జరిగే వైశ్య రణభేరి సభకు వైశ్యులు తరలిరావాలని కోరారు.

అర్వపల్లి : హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఆదివారం జరిగే వైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బొమ్మిడి రామ్మూర్తి కోరారు. రణభేరి సభ విజయవంతానికై శనివారం అర్వపల్లిలో ఆర్యవైశ్య మండల కమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మొరిశెట్టి ఎల్లేష్, చిల్లంచర్ల విద్యాసాగర్, మండల నాయకులు ఇమ్మడి సోమయ్య, మీలా భిక్షం, శర్విరాల కృష్ణమూర్తి, రామన్న, గుండా వెంకన్న, కర్నాటి శ్రీను, కర్నాటి యోగి, మీలా వెంకటేశ్వర్లు, దారం శ్రీనివాస్, మీలా వెంకన్న, ఈగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

తుంగతుర్తి : అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని గానుగబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్ర రామచంద్రు, డీలర్ పులి ముత్తయ్య, జలేంధర్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమవీరుల పోరాటాలు మరువలేనివి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నూతనకల్ : ఉద్యమంలో అమరులైన గీత కార్మికుల పోరాటాలు మరువలేనివని కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎలుగూరి గోవింద్, మడ్డి అంజిబాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో కల్లుగీత కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడు, అమరుడు తొట్ల మల్సూర్ స్వగ్రామం నుంచి అమరుల యాదిలో పేరుతో సామాజిక చైతన్య యాత్రలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తొట్ల మల్సూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నెల 18 వరకు జిల్లా పరిధిలో నిర్వహించే చైతన్య యాత్రలను గీత కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా 18న జిల్లా కేంద్రంలో యాత్ర ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్బగాని భిక్షం, ఉయ్యాల నగేష్, బత్తుల జనార్దన్, బట్టిపల్లి నాగమల్లయ్య, నోముల వెంకన్న, తొట్ల అచ్చయ్య, బండపల్లి యాదగిరి, మద్దెల సురేందర్, మారగాని ముత్తయ్య, ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన



కస్తూర్బా పాఠశాలలో మాట్లాడుతున్న ఎస్‌ఐ

మద్దిరాల : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో సైబర్ నేరాలు, డ్రగ్ నిర్మూలనపై షీటీమ్స్ కళా బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంక్ ఖాతా, ఏటీఎం, ఓటీపీ వివరాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేసినట్లయితే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సూర్యాపేట షీటీమ్ ఫోన్ నంబర్ 87126 86056కు కూడా సమాచారం ఇవ్వవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శైలజ, పోలీస్ సిబ్బంది హరికృష్ణ, కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, గోపయ్యచారి, గురులింగం, నాగార్జున, కృష్ణ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో అవినీతిపై విచారణ జరపాలి



సమావేశంలో మాట్లాడుతున్న మట్టిపల్లి సైదులు

సూర్యాపేట అర్బన్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీలో జరిగిన కోట్లాది రూపాయల అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా గౌరవ సలహాదారు మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల పంపిణీలో రూ.1000 కోట్లకు పైన అవినీతి, అక్రమాలు జరిగాయని ఈడీ గుర్తించిందని తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకందారులకు వెళ్లవలసిన నిధులు ప్రైవేటు వ్యక్తుల బ్యాంకు ఖాతాలకు వెళ్లినట్టు నిర్ధారణ అయిందన్నారు. ఈ సమావేశంలో జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వీరబోయిన రవి, జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రమేష్, ఉపాధ్యక్షుడు కంచుగట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రజక సంఘం కమిటీ ఎన్నిక

తిరుమలగిరి : తిరుమలగిరి మండల రజక సంఘం అధ్యక్షుడు పులిమామిడి సోమన్న ఆధ్వర్యంలో శనివారం తాటిపాముల గ్రామ రజక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రజక సంఘం గ్రామ అధ్యక్షుడిగా పులిమామిడి మల్లేష్, ఉపాధ్యక్షుడిగా పులిమామిడి యాకన్న, ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి యాదగిరి, కోశాధికారిగా అంజయ్య, సహాయ కార్యదర్శిగా పరశురాములు ఎన్నికయ్యారు.

జీపీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

భానుపురి : అవినీతికి పాల్పడిన మద్దిరాల మండలం రామచంద్రాపురం పంచాయతీ కార్యదర్శిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకుంటే గ్రామస్తులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేస్తామని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి (ఎన్ఎఫ్‌బీఎస్) అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ హరికిషోర్‌శర్మ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, 2017 ఏప్రిల్ 12వ తేదీ తరువాత భర్తలు మరణించిన స్త్రీలు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఈ పథకానికి ఎంపికైన వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.20వేల నగదు అందుతుందని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి

నూతనకల్ : ఆదివాసుల హక్కులను కాపాడేందుకు ఉద్యమించాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కోఆర్డినేటర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భద్రయ్య, పాశం యాదగిరి, నారాయణరావు, ఆవుల నాగరాజు, తొట్ల ప్రభాకర్‌గౌడ్, కందాల శంకర్‌రెడ్డి, గంటా నాగయ్య, దేశపంగు మధు, బంటు రామచంద్రయ్య, కొత్తపల్లి శివకుమార్, రంగారావు పాల్గొన్నారు.

పనులు జరగలేదు

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో పెద్ద చెరువు మరమ్మతు పనులు జరగలేదని, బిల్లులు డ్రా కాలేదని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెద్ద చెరువు మరమ్మతుపై పాలకవర్గ చివరి సమావేశంలో చర్చ జరిగింది, కానీ తీర్మానం ఆమోదం పొందలేదని తెలిపారు. ఆమోదం లేకుండా, పనులు జరగకుండా, బిల్లుల చెల్లింపు జరగదని పేర్కొన్నారు. మున్సిపాలిటీపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని అన్నారు.

మాచిరెడ్డిపల్లి వాసికి డాక్టరేట్



సోమశేఖర్

నాగారం : మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిప్పలపల్లి సోమశేఖర్ ఉస్మానియా యూనివర్సిటీలో వృక్షశాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృక్షశాస్త్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో పరిశోధనను పూర్తిచేసినట్లు తెలిపారు. డాక్టరేట్ పొందిన సోమశేఖర్‌ను కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు అభినందించారు.

డ్రమ్‌సీడర్‌తో అధిక దిగుబడులు

పెన్‌పహాడ్ : వరి సాగులో డ్రమ్‌సీడర్, వెదజల్లే పద్ధతితో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని అనాజీపురంలో రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి మాట్లాడారు. వరి సాగులో సస్యరక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు మురళీ, ప్రణయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల పరిశీలన

అర్వపల్లి : ఇంటింటికీ ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని డీఆర్‌డీఓ, జెడ్పీ సీఈఓ అప్పారావు కోరారు. కాసర్లపహాడ్‌లో జరుగుతున్న ఇంకుడు గుంతలు, వన మహోత్సవం పనులను శనివారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ నారాయణరెడ్డి, ఎంపీడీఓ టి.గోపి, పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ శివ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ